


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :116 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శనివారం 21 ఫిబ్రవరి 2026



## తమిళ రాజకీయాల్లో సంచలనం...

### స్టాలిన్ ను కలిసిన పన్నీర్ సెల్వం

అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన పన్నీర్ సెల్వం

డీఎంకేలో పన్నీర్ చేరబోతున్నట్లు సమాచారం

2

## డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్ల అమ్మకంపై కేంద్రం సీరియస్

నోటీసులు అందుకున్న వాటిలో ఇండియామార్ట్, ఎక్స్‌బూమ్ వంటి సంస్థలు

కొనుగోలుదారుల వివరాలతో సహా పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశం

ఈ పరికరాల అమ్మకం చట్టవిరుద్ధమని స్పష్టం చేసిన ప్రభుత్వం



2

## ట్రంప్ టారిఫ్‌లు చట్టవిరుద్ధం:

అమెరికా సుప్రీంకోర్టు సంచలన తీర్పు

ట్రంప్ విధించిన గ్లోబల్ టారిఫ్‌లలో చాలా వరకు చట్టవిరుద్ధమని సుప్రీం కోర్టు తీర్పు

అధ్యక్షుడు తన అధికారాన్ని దుర్వినియోగం చేశారని 6-3 మెజారిటీతో స్పష్టం

స్టీల్, అల్యూమినియం వంటి ప్రత్యేక టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు



2

## చాలా పెద్ద తప్పు చేశావు జగన్!: -మంత్రి నారా లోకేశ్

-లడ్డూ కల్తీ ఆరోపణలకు నిరసనగా మండలిలో వైసీపీ నిరసన

-శ్రీవారి చిత్రపటాలను వైసీపీ ఎమ్మెల్సీలు అవమానించారని లోకేశ్ ఆరోప

-చెప్పులతో వెంకన్న ఫొటోలు పట్టుకోవడం క్షమించరాని పాపమన్న లోకేశ్

-జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని తీవ్ర విమర్శలు



2

## దర్యాప్తు చేతకాకపోతే సీబీఐకి ఇస్తాం

### పోలీసుల తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం

### నిందితుడితో కుమ్మక్కు అయ్యారంటూ మండిపడ్డ సీజేఐ ధర్మాసనం

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన వైసీపీ మాజీ ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో పోలీసులు ఈ కేసు విషయంలో వ్యవహరించిన తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దర్యాప్తు సంస్థలు, నిందితుడు ఒక్కటయ్యారు అనే రీతిలో వ్యవహరించారని మండిపడింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ.. నాటి దర్యాప్తులో పోలీసుల వైఖరిని ఎండగట్టింది.



2

## డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాం

ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026‘లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్




2




2

ఐబీఎం, ఐఐటీ మద్రాస్ సహా ఏడు ప్రపంచ స్థాయి సంస్థలతో కీలక ఒప్పందాలు

లక్షల మంది యువతకు నైపుణ్యాభివృద్ధి, శిక్షణకు మార్గం

అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఏఐ యూనివర్సిటీ ఏర్పాటుకు చర్యలు

# ఏపీని ఏఐ-క్వాంటం హబ్‌గా మార్చే దిశగా ప్రణాళికలు

ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం టెక్నాలజీ రంగాల్లో ప్రపంచ స్థాయి హబ్‌గా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ ముందడుగు వేసింది. భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకుని, యువతకు ఉజ్వల అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరిగిన ‘ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ - 2026‘లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సదస్సులో ఐబీఎం, ఐఐటీ మద్రాస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో ఏడు కీలక అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నారు. అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేసి, దానికి జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడమే ఈ ఒప్పందాల ప్రధాన ఉద్దేశం.

ఈ ఒప్పందాలు రాష్ట్రంలో ఏఐ, క్వాంటం రంగాల్లో నైపుణ్యాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు మార్గం సుగమం చేయనున్నాయి. విద్యార్థులు, యువతకు అత్యాధునిక సాంకేతికతలో శిక్షణ ఇవ్వడం, ప్రభుత్వ శాఖల్లో ఏఐ వినియోగాన్ని పెంచడం, తద్వారా పాలనను సులభతరం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

## ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలన్న ముఖ్యమంత్రి

జీఎస్టీ కౌన్సిల్‌లా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలన్న రేవంత్ రెడ్డి



2

మన దేశంలో కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రత్యేక వార్ రూమ్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏఐ పరిణామాలను పర్యవేక్షించడానికి, ఇతర అవసరాల కోసం వార్ రూమ్ అవసరమని, ఇలాంటి వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశమని ఆయన అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఏఐ సదస్సు-2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, మనిషి కంటే కృత్రిమ మేధ (ఏఐ) ఎక్కువ తెలివితేటలు కలిగి ఉందని అన్నారు. ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే అన్ని వసతులతో ఏర్పాటు చేశామని వెల్లడించారు. హైదరాబాద్ వంటి నగరంలో ప్రతి ఆరు నెలలకోసారి ఏఐకి సంబంధించిన సదస్సులు జరగాలని అన్నారు.

# ఏపీని ఏఐ-క్వాంటం హబ్‌గా మార్చే దిశగా ప్రణాళికలు

**ఒప్పందం - 1: యూఎన్ఐసీసీతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ (యూఎన్ఐసీసీ)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం అమరావతి క్వాంటం వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఒక ఏఐ క్వాంటం నైపుణ్య కేంద్రం (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటు కానుంది. దీనిని ఒక ఏఐ-క్వాంటం డిజిటల్ ఎంబసీగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ పాల్గొన్నారు.

**ఒప్పందం - 2: ఐబీఎంతో లక్ష మందికి శిక్షణ**

ప్రపంచ టెక్ దిగ్గజం ఐబీఎంతో కుదుర్చుకున్న ఒప్పందం ద్వారా రాష్ట్రంలోని లక్ష మంది యువతకు క్వాంటం, ఏఐ, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. ఐబీఎం గ్లోబల్ డిజిటల్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం ద్వారా పరిశ్రమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలను అందించనున్నారు. ఐబీఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ పటేల్, ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ఒప్పందం - 3: నీలిట్‌తో ఏఐ, క్వాంటం యూనివర్సిటీకి ఎంవోయూ**

దక్షిణ భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ, క్వాంటం డీమ్డ్ యూనివర్సిటీని ఏపీలో ఏర్పాటు చేసేందుకు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ (నీలిట్)తో ఒప్పందం కుదిరింది. ఈ యూనివర్సిటీకి కేంద్రం నిధులు సమకూర్చనుండగా, రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించనుంది. అమరావతిని క్వాంటం కంప్యూటింగ్‌లో జాతీయ హబ్‌గా మార్చడం దీని లక్ష్యం. నీలిట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి ఒప్పందంపై సంతకం చేశారు.

**ఒప్పందం - 4: స్వదేశీ ఏఐ స్టాక్ నిర్మాణం**

రాష్ట్ర స్థాయిలో ఐదు అంచెల స్వదేశీ ఏఐ స్టాక్‌ను నిర్మించేందుకు భారత్ జెన్-నెక్స్ జెన్-ఐబీఎంలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇది ప్రభుత్వ సంస్థలకు సేవలు అందించడంతో పాటు, 22 భారతీయ భాషలను అనుసంధానించే వేదికగా పనిచేస్తుంది.

ఒప్పందం - 5: కాలిబో ఏఐతో నైపుణ్య బలోపేతం

రాష్ట్రంలోని 50 ఉన్నత విద్యాసంస్థల్లో ఏఐ, క్వాంటం టెక్నాలజీని బలోపేతం చేసేందుకు కాలిబో ఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఏఐ అకాడెమీ, ఏఐ శాండ్‌బాక్స్, ఇన్నోవేషన్ ల్యాబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు, ఫ్యాకల్టీకి శిక్షణ ఇవ్వనున్నారు. ఏఐ ఆధారిత కరిక్యులమ్ రూపకల్పనపై కూడా ఈ ఒప్పందంలో దృష్టి సారించారు.

ఒప్పందం - 6: వైజర్ సంస్థతో మరో నైపుణ్య కేంద్రం

అమరావతి క్వాంటం వ్యాలీలో మరో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు వైజర్ సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది చివరి నాటికి మూడున్నర లక్షల మందికి, 2027 నాటికి ఆరు లక్షల మందికి ఏఐ-క్వాంటం రంగాల్లో శిక్షణ ఇవ్వాలని వైజర్ సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

ఒప్పందం - 7: ఐఐటీ మద్రాస్‌తో ఏఐ ట్యూటర్

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ట్యూటర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ఐఐటీ మద్రాస్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీని ద్వారా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఒప్పందాలతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ టెక్నాలజీకి చిరునామాగా మారనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ట్రంప్ టారిఫ్‌లు చట్టవిరుద్ధం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలకు సుప్రీంకోర్టులో భారీ ఎదురుదెబ్బ తగిలింది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా పలు వాణిజ్య భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన విస్తృత టారిఫ్‌లను (దిగుమతి సుంకాలు) అమెరికా సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం కొట్టివేసింది. 1977 నాటి అత్యవసర చట్టాన్ని అడ్డం పెట్టుకుని ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అధికారం అధ్యక్షుడికి లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు 6-3 మెజారిటీతో సంచలన తీర్పు వెలువరించింది. ట్రంప్ కార్యనిర్వాహక అధికారాలకు కన్జర్వేటివ్ మెజారిటీ ఉన్న కోర్టు కళ్లెం వేయడం అరుదైన ఘటనగా విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

ఈ తీర్పుపై మెజారిటీ తరఫున అభిప్రాయాన్ని రాసిన ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్, అధ్యక్షుడి అధికారాల పరిధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. "అపరిమితమైన మొత్తంలో, కాలపరిమితి లేకుండా, విస్తృత స్థాయిలో ఏకపక్షంగా టారిఫ్‌లు విధించే అసాధారణ అధికారాన్ని అధ్యక్షుడు కోరుతున్నారు. రాజ్యాంగబద్ధంగా చూసినప్పుడు, అటువంటి అధికారాన్ని వినియోగించుకోవాలంటే కాంగ్రెస్ (అమెరికా పార్లమెంట్) నుంచి స్పష్టమైన అనుమతి ఉండాలి. కానీ, ట్రంప్ ఆధారపడిన 1977 చట్టానికి ఆ స్థాయి అధికారం లేదు" అని రాబర్ట్స్ తన తీర్పులో పేర్కొన్నారు. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) కింద అధ్యక్షుడికి అసాధారణ పరిస్థితుల్లో దిగుమతులను నియంత్రించే అధికారం మాత్రమే ఉందని, టారిఫ్‌లు విధించే అధికారం లేదని కోర్టు తేల్చి చెప్పింది. "ఆర్థిక లేదా విదేశీ వ్యవహారాల్లో మాకు ప్రత్యేక నైపుణ్యం ఉందని చెప్పడం లేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం మాకు కేటాయించిన పరిమిత పాత్రను మాత్రమే పోషిస్తున్నాం. ఆ పాత్రను నిర్వర్తిస్తూ, ఐఈఈపీఏ చట్టం అధ్యక్షుడికి టారిఫ్‌లు విధించే అధికారాన్ని ఇవ్వలేదని మేము స్పష్టం చేస్తున్నాం," అని జస్టిస్ రాబర్ట్స్ వివరించారు. ఫెంటానిల్, వాణిజ్య లోటు వంటి అంశాలను జాతీయ అత్యవసర పరిస్థితిగా ప్రకటించిన ట్రంప్, ఈ చట్టాన్ని అడ్డం పెట్టుకుని చైనా, మెక్సికో, కెనడా వంటి దేశాలపై భారీగా టారిఫ్‌లు విధించారు. ప్రపంచవ్యాప్తంగా డజన్ల కొద్దీ దేశాలపై ప్రతీకార టారిఫ్‌లు అమలు చేశారు. ఇందులో భాగంగానే భారత్‌పై 18 శాతం టారిఫ్ విధించారు. దాదాపు 50 ఏళ్ల చరిత్ర ఉన్న ఐఈఈపీఏ చట్టాన్ని టారిఫ్‌ల కోసం ఉపయోగించిన తొలి అధ్యక్షుడు ట్రంప్ కావడం గమనార్హం.

అయితే, ఉక్కు, అల్యూమినియం, రాగి వంటి ఉత్పత్తులపై విధించిన రంగాల వారీ టారిఫ్‌లకు ఈ తీర్పు వర్తించదు. వాటిని వేరే చట్టాల కింద విధించడంతో అవి యథావిధిగా కొనసాగుతాయి. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, ఇప్పటికే చెల్లించిన బిలియన్ల డాలర్ల టారిఫ్‌లను తిరిగి పొందేందుకు కంపెనీలు ప్రయత్నాలు ప్రారంభించే అవకాశం ఉంది. కాస్ట్‌కో, టయోటా గ్రూప్, రెవ్లాన్ వంటి వందలాది కంపెనీలు ఇప్పటికే ఈ విషయంపై న్యాయపోరాటం చేస్తున్నాయి. ఈ తీర్పు ట్రంప్ ప్రభుత్వానికి పెద్ద ఓటమి అయినప్పటికీ, టారిఫ్‌లు విధించే రాజ్యాంగబద్ధమైన అధికారం కాంగ్రెస్‌కు ఇప్పటికీ ఉంది.

# ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

జీఎస్టీ కౌన్సిల్ తరహా 'ఏఐ' కౌన్సిల్‌ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు. ఏఐ దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. హైదరాబాద్‌కు వచ్చి పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి టెక్ సంస్థలను కోరారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలని అన్నారు. కృత్రిమ మేధను ఉపయోగించుకుంటే వ్యవసాయం సహా అన్ని రంగాలకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఏఐ మానవ జీవితాల్లో పెను మార్పులు తీసుకువస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మనిషికి ఎన్నో పరిమితులు ఉండవచ్చని, అదే మనిషి సృష్టించిన ఏఐ ఫలితాలను మనం చూస్తూనే ఉన్నామని అన్నారు. గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చిందని, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం, ఏఐ శకం వచ్చిందని పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలకు భారతీయులే సీఈవోలుగా ఉన్నారని గుర్తు చేశారు

# దర్యాప్తు చేతకాకపోతే సీబీఐకి ఇస్తాం

"నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఇంత దారుణంగా వ్యవస్థలు నిర్వీర్యం అవుతుంటే డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారు?" అని ధర్మాసనం నిలదీసింది.

డిఫాల్ట్ బెయిల్ కుట్ర..

నాడు వైసీపీ ఎమ్మెల్సీకి బెయిల్ వచ్చేలా ఉద్దేశపూర్వకంగానే ఛార్జిషీట్ దాఖలు చేయడంలో జాప్యం చేశారని, నిందితుడితో పోలీసులు కుమ్మక్కు అయ్యారని ఇది స్పష్టం చేస్తోందని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. "మీకు దర్యాప్తు చేయడం చేతకాకపోతే చెప్పండి.. కేసును సీబీఐకి అప్పగిస్తాం" అని ఘాటుగా హెచ్చరించింది.

ప్రస్తుత ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం

గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వంపైనా కోర్టు ప్రశ్నలు సంధించింది. "నాడు తప్పు చేసిన పోలీసు అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? బాధ్యులైన వారిని ఎందుకు వదిలేశారు?" అని నిలదీసింది.

'డెడ్‌లైన్' ఆదేశాలు..

నవంబర్ 18 లోపు ట్రయల్ కోర్టు విచారణను పూర్తి చేయాలని, కేసు విచారణ కోసం మార్చి 31 లోగా హైకోర్టు ఒక సీనియర్ జ్యుడిషియల్ అధికారిని ప్రత్యేకంగా నియమించాలని, జాప్యానికి తావులేకుండా రోజువారీ ప్రాతిపదికన విచారణ సాగాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో హైకోర్టు జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## దస్తగిరి బాషా కు కళాతపస్వి కె.విశ్వనాథ్ మెమోరియల్ అవార్డ్ 2026 ప్రధానం

కావలి,
కళతపస్వి కె. విశ్వనాథ్ జయంతి సందర్భముగా
గురువారం రోజున తూర్పు గోదావరి జిల్లా
ర్యాలీ గ్రామం లో మచ్చాకుమార్ రాజ సౌజన్యంతో
శ్యాం జాదుగర్ ఆధ్వర్య ములోకళారత్న డాక్టర్
కొండా నరసింహారావు రాజమండ్రి
ఏస్పీ అఫ్ పోలీస్ వారి సతీమణి అలివేలు మంగాదేవి
అఖండ శ్యశీఖరావంతో
అవార్డు కారిక్రమము ప్రారంభించి వారి
చేతులమీదుగ కావలి వాసి "దస్తగిరి బాషా" తెలుగు,
ఇంగ్లీష్ ,
హిందీ, ఉర్దూ ,భాషలలో
కె. విశ్వనాథ్ బయో డేటాను
రివర్స్(మిర్రర్ రైటింగ్)లో రాసినందుకు గాను
మెమెంటో దుశ్యాలవతో సన్మానించిన




"భారత్ ట్యాలెంట్
కె. విశ్వనాథ్ మెమోరియల్ అవార్డు 2026"

"భారత్ ట్యాలెంట్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు "
అవార్డులు అందజేసినారు

## డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్ల అమ్మకంపై

# కేంద్రం సీరియస్

దేశంలో నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ జామర్లు, ఇతర వైర్‌లెస్ పరికరాలను ఆన్‌లైన్‌లో విక్రయిస్తున్న ఆరు ఈ-కామర్స్ సంస్థలకు కేంద్ర వినియోగదారుల పరిరక్షణ ప్రాధికార సంస్థ (సీసీపీఏ) నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా డ్రోన్ జామర్లు, జీపీఎస్ జామర్లు, యాంటీ-డ్రోన్ సిస్టమ్స్ వంటి నిషేధిత పరికరాలను విక్రయించడంపై సీసీపీఏ తీవ్రంగా స్పందించింది. నోటీసులు అందుకున్న సంస్థలలో ఎవర్‌సే, ఇండియామార్ట్, ఎక్స్‌బూమ్, జావియట్ ఏరోస్పేస్, ఎయిర్‌వన్ రోబోటిక్స్, మావెరిక్ డ్రోన్స్ & టెక్నాలజీస్ ఉన్నాయి. ఈ సంస్థలు వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019తో పాటు, టెలికాం, వాణిజ్య నియంత్రణ చట్టాలను ఉల్లంఘించినట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్-1885, వైర్‌లెస్ టెలిగ్రఫీ యాక్ట్-1933 ప్రకారం డ్రోన్ జామర్లు, సిగ్నల్ జామింగ్ పరికరాల అమ్మకాలపై కఠినమైన నియంత్రణలు ఉన్నాయి. టెలికాం విభాగం, వైర్‌లెస్ ప్లానింగ్ అండ్ కోఆర్డినేషన్ నుంచి తప్పనిసరిగా లైసెన్సులు పొందాల్సి ఉంటుంది. కేవలం ప్రభుత్వ ఏజెన్సీలు, శాంతిభద్రతల పరిరక్షణ సంస్థలకు మాత్రమే వీటిని కొనుగోలు చేసే అధికారం ఉంటుంది. ఈ నేపథ్యంలో, గత రెండేళ్లలో ఎన్ని యూనిట్లు విక్రయించారు, వాటిని ఎక్కడ నుంచి సేకరించారు, దిగుమతి లైసెన్సులు, కొనుగోలుదారుల పూర్తి వివరాలు సమర్పించాలని సీసీపీఏ ఆ సంస్థలను ఆదేశించింది. ఈ-కామర్స్ నిబంధనల ప్రకారం, తమ ప్లాట్‌ఫామ్‌లపై చట్టవిరుద్ధమైన వస్తువుల అమ్మకాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఆయా సంస్థలదేనని, దీన్ని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కేంద్రం స్పష్టం చేసింది

# తమిళ రాజకీయాల్లో సంచలనం...

తమిళనాడులో ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ క్రమంలో రోజురోజుకీ ఆ రాష్ట్రంలో రాజకీయ ముఖచిత్రం మారిపోతోంది. ఇప్పటివరకు డీఎంకే, అన్నాడీఎంకే మధ్య ద్విముఖ పోరు మాత్రమే ఉండేది. ఇప్పుడు సినీ నటుడు విజయ్ రాజకీయ ఆరంగేట్రంతో ఈ పోరు త్రిముఖ పోటీగా మారింది. తాజాగా మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వంను అన్నాడీఎంకే నుంచి బహిష్కరించిన సంగతి తెలిసిందే. ఈరోజు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ ను పన్నీర్ సెల్వం కలిశారు. స్టాలిన్, పన్నీర్ సెల్వం కలయిక తమిళనాట సంచలనం రేపుతోంది. డీఎంకేలోకి పన్నీర్ సెల్వం చేరికకు సర్వం సిద్ధమైందని తెలుస్తోంది. దీనికి సంబంధించే వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్టు సమాచారం. ఈ చర్చల్లో డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్, పన్నీర్ సెల్వం కుమారుడు కూడా పాల్గొన్నారు. ఇప్పటికే డీఎంకే నేతృత్వంలోని కూటమిలో దివంగత విజయకాంత్ పార్టీ డీఎండీకే చేరిన విషయం గమనార్హం. మరోవైపు, వీరి సమావేశం జరిగిన తర్వాత అన్నాడీఎంకే ఎమ్మెల్యే అయ్యప్పన్ అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టాలిన్ మళ్లీ సీఎం కావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. ఎంజీఆర్, జయలలిత ఆశీస్సులు స్టాలిన్ కు ఉన్నాయని అన్నారు.

# డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాం

ఆంధ్రప్రదేశ్‌ను టెక్నాలజీ రంగంలో ప్రపంచ పటంలో నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతను ఆవిష్కరించారు. సమీప భవిష్యత్తులోనే అమరావతి 'క్వాంటం వ్యాలీ'గా, విశాఖపట్నం 'ఏఐ డేటా హబ్'గా ప్రపంచవ్యాప్త గుర్తింపు పొందుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ప్రధాని మోదీ ఆకాంక్షకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ తన వంతు పాత్ర పోషిస్తుందని స్పష్టం చేశారు. ఢిల్లీలోని భారత్ మండపంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026'లో భాగంగా శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో చంద్రబాబు పాల్గొన్నారు. 'కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం' అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "త్వరలోనే అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుంది. కేవలం వినియోగించుకోవడమే కాకుండా, ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను తయారు చేసి, ఎగుమతి చేసేలా ఇక్కడ ఒక ప్రత్యేకమైన క్వాంటం ఎకో సిస్టంను రూపొందిస్తున్నాం" అని వివరించారు. గూగుల్ వంటి దిగ్గజ సంస్థల రాకతో విశాఖపట్నం ఒక కీలకమైన ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు.

పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా 'సావరిన్ ఏఐ'ని వినియోగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, డీప్ టెక్నాలజీ రంగంలో ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ వంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని, ఈ రంగాల్లో భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలు సాధిస్తుందన్న పూర్తి విశ్వాసం తనకు ఉందని, ఈ సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందుంటుందని ఆయన పునరుద్ఘాటించారు

# చాలా పెద్ద తప్పు చేశావు జగన్!:

వైసీపీ ఎమ్మెల్సీలు శాసనమండలిలో కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి చిత్రపటాలను అవమానించారని, ఇది క్షమించరాని పాపమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత జగన్‌కు దేవుడంటే భక్తి, భయం లేవని, హిందువుల మనోభావాలంటే అస్సలు లెక్కలేదని ఆయన మండిపడ్డారు.

తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ అయ్యిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ఆరోపణలకు నిరసనగా వైసీపీ సభ్యులు శుక్రవారం శాసనమండలికి శ్రీవారి చిత్రపటాలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు బూట్లు, చెప్పులతోనే స్వామివారి చిత్రపటాలను పట్టుకుని ప్రదర్శించారని, సభ ముగిశాక వాటిని అక్కడే వదిలేసి వెళ్లారని లోకేశ్ ఆరోపించారు.

ఈ ఘటనపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. "శ్రీవారికి చేసిన మహా పాపం కప్పిపుచ్చుకోవడానికి మహాపరాధం చేశావు జగన్. మీ వైసీపీ ఎమ్మెల్సీలు బూట్లు, చెప్పులతో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలు పట్టుకుని మహాపరాధం చేశారు. అంతే కాకుండా, కౌన్సిల్‌లో ప్రదర్శించిన శ్రీవారి ఫొటోలు అక్కడే విసిరేసి వెళ్ళిపోవడం క్షమించరాని పాపం. వెంకన్నతో పెట్టుకోవద్దు జగన్!" అంటూ లోకేశ్ తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఈ మేరకు తన విమర్శలకు ఆధారంగా నారా లోకేశ్ వీడియోను కూడా పంచుకున్నారు.

# బీసీ సింహ గర్జన సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

## రెండు తెలుగు రాష్ట్రాల బీసీ సోదరులు భారీగా సభకు తరలి రావాలి..- బోడె రామచంద్ర యాదవ్

విజేత–మంగళగిరి.
బీసీలకు సంబంధించిన ఐదు ప్రధాన అంశాలపై ఈనెల 22వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుండి 6 గంటల వరకు జరిగే బిసి సింహ గర్జనకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు హాజరుకావాలని బీసీవై పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు, ఈ మేరకు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా గల ఏర్పాటుచేసిన పూలే అంబేద్కర్ మండల్ సభా ప్రాంగణ ఏర్పాట్లు ను పరిశీలించారు,అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీసీలకు సంబంధించి ఐదు ప్రధాన అంశాలపై బిసి వై పార్టీ ఏర్పాటు చేయనున్న మహాసభలో ఉద్యమ కార్యచరణ ప్రకటించునున్నట్లు చెప్పారు, ముఖ్యంగా బీసీలకు సంబంధించిన రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాష్ట్ర రాజకీయాలతో పాటు రాజధానిలో బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీ పెట్టుబడిదారులు పారిశ్రామవేతలకు వెయ్యి ఎకరాలు రాజధాని లో



కేటాయించాలని అనేక దశాబ్దాలుగా మరుగునపడిన విద్యా వైద్యాన్ని అమలు చేయాలని ఆయన కోరారు, సమగ్ర కుల గణన చేపట్టి 44% బీసీలకు రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్లాలని ఆయన డిమాండ్ చేశారు, బీసీల అభివృద్ధికి ప్రధానమైె డిమాండ్లను అమలు చేయాలని గతంలో విజయవాడలో జరిగిన బీసీ సమావేశంలో పెద్దలతో చర్చించి ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు, బీసీల అభివృద్ధికి అడ్డుపడుతున్న కూటమి ప్రభుత్వం సభ జరిగేందుకు అనేక ఆటంకాలను సృష్టించినప్పటికీ కోర్టు ద్వారా అనుమతులు పొంది ఈ సభను నిర్వహిస్తున్నామని



అన్నారు, సభలో సమాజాభివృద్ధికి తోడ్పడిన ఎందరో మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, శ్రీకృష్ణ జాంబవంతుల కల్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. భావితరాల భవిష్యత్తుపై సభలో ఐదు అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు చెప్పారు. బీసీ సింహ గర్జనకు విచ్చేసే నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అన్ని వసతులు కల్పిస్తూ సభకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయినట్లు ఆయన వెల్లడించారు

# ఎడ్లపాడు ఎస్ఐ టి శివరామకృష్ణ తండ్రి తాళ్లూరి హనుమంతరావుకు నివాళులర్పించినరూరల్ సిఐ బి సుబ్బానాయుడు, రూరల్ ఎస్సై జి అనిల్ కుమార్



విజేత బల్లికురవ
ఎడ్లపాడు ఎస్ఐ టి శివరామకృష్ణ తండ్రి తాళ్లూరి హనుమంతరావు(72) అనారోగ్య కారణముతో వారి స్వగ్రామమైన బాపట్ల జిల్లా బల్లికురవ మండలం బల్లికురవ గ్రామంలో స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము. రూరల్ సిఐ బి సుబ్బానాయుడు, రూరల్ ఎస్సై జి అనిల్ కుమార్ నివాళులర్పించారు.

# సంపద పంపిణీలో సామాజిక న్యాయం సాధిద్దాం.

విజేత,ప్యాపిలి:
స్థానిక పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన మండల కార్యదర్శి జె.మహేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ సామాజిక న్యాయ దినోత్సవాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని పిలుపులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన సాంఘిక,న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, నేడు పాలకుల కార్పొరేట్లు అనుకూల విధానం వల్ల ప్రమాదం లోపడ్డాయి మోడీ 12 సంవత్సరాల పాలనలో ప్రజాస్వామ్యాన్ని కాల రాసి రాజ్యాంగాన్ని ఏమాత్రం గౌరవం ఇవ్వడం లేదు పైగా పూర్తి మెజార్టీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తామంటూ గత ఎన్నికల్లో బిజెపి ప్రచారంలో ఒడిగట్టింది అధికారం వచ్చాక రాజ్యాంగ సంస్థలను,పాలకుల చేతుల్లోకి తీసుకొని గుత్తాధిపత్యం చాలఇస్తున్నారు రాజ్యాంగ పీఠిక, దేశ ప్రజలందరికీ సామాజిక ఆర్థిక న్యాయం అందించాలని ప్రకటించింది. దేశంలో నేటికీ కుల, మత,లింగ వివక్షల కొనసాగుతున్నాయి పేదలకు వివక్షకు గురవుతున్నారు సామాజిక న్యాయం ఆర్థిక,న్యాయం సాధించడం కోసం ఐక్యంగా పోరాడాలి రాజ్యాంగంలోని ఆదే సూత్రాలకు విరుద్ధంగా దేశ సంపదలో 45% కేవలం ఒక శాతం మంది దగ్గర గుట్టపడింది. మోడీ ప్రభుత్వం అంటేనే బిలినియర్ల ప్రభుత్వం,కార్పొరేట్ల ప్రభుత్వం, కార్పొరేట్ పన్ను 35శాతం నుండి 22 తగ్గించారు సంపదపన్ను, వారసత్వ పన్ను చట్టాలను రద్దు చేశారు మోడీ పాలన లోని కార్పొరేట్లకు 20 లక్షల కోట్ల రూపాయలు రుణమాఫీలు రైతులు ఇచ్చారు మరి విమానాశ్రయాలు, పోర్టులు, గనులు, సహజవాయువు, నిక్షేపాలు వగైరాలను కట్టబెట్టారు ప్రతిఫలంగా వారు బిజెపికి వేల కోట్ల ఎన్నికల నిధులు ఇస్తున్నారు కార్పొరేట్ల సహకారంతో బిజెపి అధికారాన్ని మోడీ పాలన సహకారంతో కార్పొరేట్ల దేశ సంపదని సొంతం చేసుకుంటున్నారు.మోడీ వికాసిత్ భారత్, లో పేదలు లేరు. పేదల ఉపాధి హక్కును, సంక్షేమ పథకాలను కత్తిరించారు నిరుద్యోగాన్ని అధిక ధరల భారాన్ని మోపారు కష్టజీవులకు ఉపాధి గ్రామీణ పేదలకు ఎంతో తోడ్పాటు ఇచ్చే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారు దేశవ్యాప్తంగా ఉన్నత విద్యాలయాల్లో ఐదేళ్లుగా కుల వివక్ష 118 శాతానికి పెరిగిపోయింది అధికారిక లెక్కల ప్రకారం 1100 పైగా కుల వివక్ష కేసులు నమోదయి ఇంకా అనధికారికంగా వాటికి 5 రెట్లు ఉండొచ్చు మరి అధిక జనాభా కలిగిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సమానత్వానికి పెనుముప్పు వాటిల్లుతుంది మోడీ ప్రభుత్వానికి సామాజిక న్యాయం పట్టదు దేశంలో మోడీ సంగ్ పరివారం కుల వివక్షను సమర్థించే మనువాదం అంటగా డుతున్నది మైనార్టీల మీద మత విద్వేషాన్ని రెచ్చగొడుతున్నది సామాజిక న్యాయం కోసం పోరాటం అంటే కార్పొరేట్ల దగ్గర పోగుపడ్డ సంపద ను పంపిణీ చేసే పోరాటం దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ పాలన పైన పోరాటం సంఘపరివార్ మనువాదం పైన మత విద్వేషాల రాజకీయం పైన పోరాటం చేసే పుణ పంపిణీ అంటే ప్రస్తుత కార్పొరేటర్లు మొత్తం సంపదను జాతియం చేయడం కాదు మోడీ ప్రభుత్వం రద్దు చేసిన సంపద పన్ను,వార సత్వ పనులను తిరిగి ప్రవేశపెట్టడం తగ్గించిన కార్పొరేట్ల పన్నును కొద్దిగా పెంచడమే ఈ మూడింటి వల్ల 17 నుండి 20 లక్షల కోట్ల రూపాయలు అదనపు ఆదాయం వస్తుందని ఆర్థిక నిపుణులు వివిధ సంస్థలు ప్రకటించాయి ఈ అదనపు ఆదాయాన్ని జాతీయ సంక్షేమ నిధిగా ప్రకటించి అందరికీ సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం అందించాలి కార్మికులు సృష్టించి సంపదలో చిన్న వాటాను బోనస్
గా పొందుతున్నారు. వారి డిమాండ్స్
జాతీయ సంక్షేమ నిధి నుండి పేదల కుటుంబాలకు వార్షిక బోనస్,హక్కుగా నివాస వసతి లేదా ఇంటి అద్దె హక్కుగా ఉపాధి లేదా పరిహారం హక్కుగా ఆహార భద్రత రేషన్తో పాటు పోషకాహార దినుసులు,అందరికీ హక్కుగా మంచి ప్రమాణాలు విద్య,వైద్యం సేవలు, రైతుల పంటలకు చట్టబద్ధంగా లాభసాటి ధరలు,యువతకు ఉచితంగా ఉపాధి నైపుణ్యాలు హక్కుగా ఉపాధి లేదా పరిహారం సంపద పున పంపిణీ ద్వారా ఈ హక్కులను సాధించడానికి అన్ని రంగాలు కలిసి పోరాడాలని వారు తెలిపార.
ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు, ఏఐటియుసి నాయకులు, సిపిఐ నాయకులు, రమేషు, చంద్రశేఖర్,రాజేష్, వెంకటేశు, రాము, శీను పాల్గొన్నారు.




# రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ఏకైక నాయకుడు చంద్రబాబు : ప్రత్తిపాటి

- రైతు క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే చంద్రబాబు నిర్ణయాలు తీసుకుంటారు - తాను వ్యవసాయమంత్రిగా ఉన్నప్పుడు మిర్చి రైతులను ఆదుకున్నారు.

- క్వింటాల్ కు రూ.1500లు అందించి అండగా నిలిచారు.- నేడు కూటమిప్రభుత్వంలోనూ మిర్చి, పొగాకు, మామిడి రైతులకు సాయం చేశారు

-- కుర్రా అప్పారావు నేతృత్వంలోని నూతన పాలకమండలి రైతు పక్షపాతంతో పనిచేయాలి- ప్రతి మిర్చి రైతుకు మేలు చేయడమే లక్ష్యంగా కార్యవర్గం నిర్ణయాలుండాలి

- గుంటూరు మిర్చి యార్డ్ నూతన పాలకమండలితో ప్రమాణస్వీకారం చేయించిన మాజీమంత్రి

విజేత గుంటూరు
ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ నిర్ణయం తీసుకున్నా రైతు క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొనే తీసుకుంటారని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని నమ్మే ఏకైక నాయకుడు చంద్రబాబు ఒక్కరేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు.
శుక్రవారం గుంటూరులో జరిగిన మిర్చియార్డ్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రత్తిపాటి, తొలుత కొత్త కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు సహా, ఇతర ప్రధాన నాయకులు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మాట్లాడిన అనంతరం ప్రత్తిపాటి సభను ఉద్దేశించి మాట్లాడారు. గతంలో రూ.1500 ఆర్థిక ప్రోత్సాహంతో చంద్రబాబు మిర్చి రైతులను ఆదుకున్నారు. గతంలో తాను వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పుడు మిర్చి రైతులను ఆదుకోవడానికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు క్వింటాల్ మిర్చికి రూ.1500 వరకు ఆర్థిక సాయం అందించి రైతులను ఆదుకున్నారని, మరలా నేడు కూటమిప్రభుత్వంలోనూ మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి వారికి అండగా నిలిచారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మిర్చితో పాటు.. పొగాకు, మామిడి, కోకో, ఉల్లి రైతులను ప్రభుత్వం సకాలంలో ఆదుకుందన్నారు.
అప్పారావు నేతృత్వంలో నూతన పాలకమండలి రైతు పక్షపాతంతో పనిచేయాలి..
ఆరుగాలం కష్టించి, ఎన్నో వ్యయప్రయాసలతో మిర్చి పండించే



ప్రతి రైతుకు నూతన పాలకమండలి అన్నివేళలా అండగా ఉండాలని, కొత్త ఛైర్మన్ కుర్రా అప్పారావు నేతృత్వంలో గుంటూరు మిర్చి యార్డ్ కు పూర్వ వైభవం రావాలని ప్రత్తిపాటి ఆకాంక్షించారు.
గతంలో మన్నవ సుబ్బారావు, వెన్నా సాంబశివారెడ్డి మాదిరే కుర్రా అప్పారావు రైతులకు మేలుచేసేలా తనదైన శైలిలో యార్డును నడిపించాలని ప్రత్తిపాటి సూచించారు. కుర్రా అప్పారావు యార్డులోని అన్ని విభాగాలను గాడిలో పెట్టి, రైతులకు నష్టం లేకుండా, వారికి మేలు చేయడంపైనే దృష్టి సారించాలని, రైతు పక్షపాతంతో నూతన పాలకమండలి పనిచేయాలని ప్రత్తిపాటి



సూచించారు. చంద్రబాబు, లోకేశ్ బాబు ఆశీస్సులతో కుర్రా అప్పారావుకు మిర్చి యార్డ్ ఛైర్మన్ పదవి లభించిందని, అలానే తొలిసారి చిలకలూరిపేట నియోజకవర్గానికి ఈ పదవి దక్కిందని ప్రత్తిపాటి చెప్పారు. గుంటూరు మిర్చి యార్డ్ ఛైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన కుర్రా అప్పారావుకి, పాలకమండలి సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నట్టు ఆయన చెప్పారు. కుర్రా అప్పారావు తండ్రి గారైన కుర్రా రత్తయ్య టీడీపీ పటిష్టతకు, విజయానికి ఎంతో కృషి చేశారని ప్రత్తిపాటి కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడిగా అప్పారావు తనకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా, నిర్వహించి, ప్రజలు మెచ్చేలా...కూటమిప్రభుత్వం గర్వించేలా పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ప్రత్తిపాటి అభిలషించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినుకొండ పట్టణంనకు విచ్చేయుచున్న సందర్భంగా బందోబస్తుపరిశీలించి, ట్రైల్ రన్ నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్

విజేత పల్నాడు జిల్లా
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమునకు వినుకొండ పట్టణం నకు విచ్చేయుచున్న సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, ట్రైల్ రన్ నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పల్నాడు జిల్లాలోని వినుకొండ పట్టణమునకు ది. ఫిబ్రవరి212026వ తేదీన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విచ్చేయుచున్న సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ హెలిపాడ్ గ్రౌండ్ ను, సి హెచ్ సినందు స్వచ్ఛ ఆంధ్ర జరుగు ప్రదేశమును,మీటింగ్ జరుగు ప్రాంతాలను,పార్కింగ్ ప్రాంతాలను సందర్శించి ట్రైల్ రన్ నిర్వహించడం జరిగింది. ఫిబ్రవరి 21.2026వ తేదీన జరగబోయే కార్యక్రమానికి సంబంధించి ట్రైల్ రన్ నిర్వహించారు. బందోబస్తుకు సంబంధించి పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎంకార్యక్రమం నందు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించాలని ఎస్పీ పోలీసు అధికారులకు,సిబ్బందికి ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అత్యంత పకడ్బందీగా భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం పర్యటన నిమిత్తం పూర్తిస్థాయిలో బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు కార్యక్రమం మరియు బందోబస్తు నిర్వహణ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని డ్రోన్ లు మరియు



కెమెరాల సహాయం తో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడ్మిన్ ఎస్పీ జె .వి.సంతోష్ ,ఏ.ఆర్ అదనపు ఎస్పీ సత్తి రాజు గురజాల డిఎస్పి జగదీష్ , ఎస్బి సిఐ - 1 బి.సురేష్ బాబు , ఇతర డీఎస్పీలు, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు

# ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట టిడ్కో కాలనీ లో యువకుడు ఆత్మహత్యఆర్థిక ఇబ్బందులు,సమస్యలు తాళ్లలేక ఫ్యాను కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న షేక్ ఇబ్రహీం (25)కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నా ఇబ్రహీం



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేసిన నేతలు

విజేత రామకుప్పం
మండల పరిధిలోని బల్ల పంచాయితీ పెద్ద కురుబనపల్లి లోని సువర్ణ కు 1,2500 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ డైరెక్టర్ మునస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎక్కడా లేని విధంగా కుప్పం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అనేకమంది అనారోగ్య బారినపడి మరియు ఆపద లో ఉన్న వారికి సహాయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ వినతి మేరకు కోట్లాది రూపాయలను సహాయంగా అందించి కుప్పం ప్రజల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ డైరెక్టర్ మునిస్వామి క్లస్టర్ ఇంచార్జ్ నాగభూషణం మండల ప్రధాన కార్యదర్శి కామరాజు నాయక్ పంచాయతీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఎర్రప్ప జై శంకర్ యువత అధ్యక్షుడు బాలకృష్ణ మరియు పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు







# ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### ఉపాధి హామీ పథక సంచాలకులు నాగ మహేశ్వరరావు

విజేత దేవరపల్లి:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై మండల స్థాయి సామాజిక తనిఖీ సభ దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కె వి కె. దుర్గారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సామాజిక తనిఖీ బృందం సభ్యులు, గ్రామ సర్పంచులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్మికులు పాల్గొన్నారు.సభలో భాగంగా గ్రామాల్లో 24-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల వివరాలు, ఖర్చులు, మస్టర్ రోల్స్, మెటీరియల్ బిల్లులు, పనుల నాణ్యతపై సమగ్రంగా సమీక్షించారు. కొన్ని గ్రామాల్లో వేతనాల ఆలస్యం, పనుల అంచనాల్లో లోపాలు, హాజరు నమోదు విషయంలో తేడాలు ఉన్నట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించింది. ఈ సందర్భంగా పథక సంచాలకులు నాగ మహేశ్వరరావు మాట్లాడుతూ పథకం అమలులో ఎటువంటి అవినీతి జరగకుండా పథక అమలు సిబ్బందిలో బాధ్యతాయుతమైన పారదర్శకత తీసుకురావడానికి సామాజిక తనిఖీలు ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన తనిఖీలలో 15 పంచాయతీల నుంచి మస్తరు సంబంధించి, పని ప్రదేశంలో కొలతలు తదితర అంశాలలో అవకతవకలు జరిగినట్లు గుర్తించినట్లు వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి రత్నకుమారి, ఏపీవో శ్రీనివాసు , టెక్నికల్ అసిస్టెంట్స్, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా విగ్రహ ప్రతిష్ట భక్తి

విజేత, తాడేపల్లిగూడెం (పెంటపాడు) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో : మండలంలోని ఉమామహేశ్వరంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం శుక్రవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ శ్రీ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్టా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.
ఈ సందర్భంగా గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం బాబ్జి మాట్లాడుతూ గ్రామ ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో బాబ్జి గారితో పాటు ఆకాశపు స్వామి, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, పద్మనాభుని మురళి, పాతూరి రాంప్రసాద్ చౌదరి, గంధం సతీష్, రాయుడు శ్రీను, మద్దుకూరి రామకృష్ణ, మద్దుకూరి నాగేశ్వరరావు, మూతిన రాంబాబు, పసల చంటి, ముత్యాల శ్రీనివాస్, దలై తిరుమల రావు, కలపాల సుధాకర్ తదితర ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట కావడంతో ఉమామహేశ్వరం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని

విజేత గుంటూరు
గుంటూరు లో జరిగిన 30 వ డివిజన్ కార్పొరేటర్ అచ్చాల వెంకటరెడ్డి కుమార్తె నాగ జ్యోతి- మధుసూధన్ రెడ్డి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని



# నూతన వధువు ను ఆశీర్వదించిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని .

విజేత కొమెరెపూడి
సత్తెనపల్లి నియోజకవర్గం కొమెరెపూడి వాస్తవ్యులు , వైయస్ఆర్ సీపీ నాయకులు కళ్ళం గంగాధర రెడ్డి కుమార్తె చైతన్య వివాహం సందర్భంగా ఈరోజు వారి నివాసానికి వెళ్లి నూతన వధువు ను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వర్యులు విడదల రజిని .



# మజరున్నిసాకు నివాళులర్పించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్





విజేత చిలకలూరిపేట
చిలకలూరిపేట పట్టణ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ షేక్ మహమ్మద్ పాచ్చాబుడే సతీమణి (యూత్ జిలాని తల్లి మాజీ కౌన్సిలర్ మజరున్నిసా గత రాత్రి స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న వారి పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య సోమేపల్లి వాసు ..ఈ కార్యక్రమంలో వారి వెంట లిషేక్ అబ్దుల్లా , షేక్ కాలేషా , వేటపాలెం సుభాని , సయ్యద్ హిదాయితుల్లా , ఇమ్మడి జానకీపతి చోటే బాబు , మహబుల్లా లి తదితరులున్నారు

# భగవంతుడితో ఆటలు... వైసీపీ పతనానికి బాటలు : ప్రత్తిపాటి

### - పెద్దల సభలో వైసీపీ సభ్యుల వ్యవహారశైలి... ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ : ప్రత్తిపాటి

### -ప్రజాస్వామ్యమనే పచ్చని పైరుకు పట్టిన చీడపురుగు వైసీపీ : ప్రత్తిపాటి.

విజేత చిలకలూరిపేట
“ప్రతిపక్ష హోదా కోసం మంకుపట్టు పడుతూ... అసెంబ్లీకి డుమ్మా కొడుతున్న జగన్, ప్రజాసమస్యలపై పోరాటానికి అవకాశం ఉన్న శాసనమండలిని కూడా తన చౌకబారు, దిగజారుడు రాజకీయాలకు వేదికగా మారుస్తున్నాడు. నేడు మండలిలో వైసీపీ సభ్యుల ప్రవర్తన, వ్యవహారశైలి ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా మిగులుతుంది. చేసిన మహాపాపాలను కప్పిపుచ్చుకునేందుకు ఏకంగా భగవంతుడితో ఆటలు ఆడే దుస్థితికి దిగజారిన వైసీపీ... తన పతనానికి తానే బాటలు వేసుకుంటోంది.. అధికారంలో ఉన్నప్పుడు చట్టసభలను బూతులు.. అసభ్యతకు...అశ్లీలతకు వేదికగా మార్చిన వైసీపీ.. నేడు కూడా అదే పంథాను అనుసరించడం దురదృష్టకరం. ప్రజలు 11 సీట్లతో సత్కరించినా జగన్ అహంకారధోరణి, వైసీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పెడధోరణి మారలేదు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లన్నట్టు జగన్ తన దురుద్దేశాలు, దుర్మార్గాలను కూటమిప్రభుత్వంపై నెట్టే ప్రయత్నాలు చేస్తూ, ప్రజలతో ఛీ కొట్టించుకుంటున్నాడు. ప్రెస్ మీట్ల పేరిట అనుకూల మీడియా ముందు గంటలు...గంటలు అబద్ధాలు, అసత్యాలు చెప్పడం.. వాటిని ఏదో ఒకరూపంలో ప్రజల్లోకి వెళ్లేలా చేయాలనే కుట్రపూరిత ఆలోచనలతో తన పార్టీసభ్యులతో చట్టసభల్లో వెర్రిమొర్రి వేషాలు వేయించడం జగన్ కు అలవాటుగా మారింది.
ప్రజాస్వామ్యమనే పచ్చని చెట్టుకు పట్టిన చీడపురుగు వైసీపీ
బడ్జెట్ పై అసెంబ్లీకి వచ్చి మాట్లాడే ధైర్యం లేని పార్టీ అధినేత... పెద్దల సభలో దేవుడిని అవమానిస్తూ వైసీపీ సభ్యుల పిల్లచేష్టలు చూశాక, ఆ పార్టీ ప్రజాస్వామ్యమనే పచ్చని పైరుకు పట్టిన చీడపురుగనే చెప్పాలి. ప్రజలకు తనకిచ్చిన 11 స్థానాల ఓటమి తాలూకా నిరుత్సాహం, నిర్వేదాన్ని కప్పిపుచ్చుకోవడానికే జగన్ చంద్రబాబు, పవన్, లోకశ్ లపై నేలబారు విమర్శలు చేస్తున్నాడు. ప్రభుత్వ నిర్ణయాలు.. పాలనాంశాల కంటే తన అబద్ధాలు. అసత్యాలు, ప్రభుత్వం, ప్రధాన నాయకులపై చేసే విమర్శలే జనంలో నానాలన్న లక్ష్యంతోనే జగన్ ప్రెస్ మీట్ల పేరుతో నోటికొచ్చిన అబద్ధాలు చెబుతున్నాడు.
అసెంబ్లీలో తాను చెప్పేదే ప్రభుత్వం వినాలంటాడు.. ప్రతిపక్ష హోదా ఇస్తేనే సభకు వస్తానంటాడు.. .. మీడియా సమావేశాల్లో కూడా తాను మాట్లాడేదే విలేకరులు వినాలంటాడు.. ప్రశ్నించేవారిని దూరం పెడతాడు.. . తనకే అందరూ సమాధానం చెప్పాలి..తానెవరికీ చెప్పనంటాడు.... ప్రజాస్వామ్యంలో ఇదేం వైఖరో జగనే సమాధానం చెప్పాలి.” అని మాజీమంత్రి ప్రత్తిపాటి శుక్రవారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు



# కన్నుల పండుగగా విగ్రహ ప్రతిష్ట

విజేత,(తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
మండలంలోని దండగర్ర లో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ భక్తి పూర్వక కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆ శ్రీరామచంద్రుని దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు గ్రామస్తులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. పూజా కార్యక్రమాల అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొర్రెల శ్రీనివాస్, గుండెమోగుల బలుసులు, వింజమూరి శ్రీను, కలిశెట్టి తాతారావు మరియు పార్టీ కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# జనసేన నాయకుడు "ప్రదాత"మండలనేని చరణ్ తేజకు ఘన సత్కారం

విజేత చిలకలూరిపేట:
పట్టణంలోని తెలగ, బలిజ, కాపు కళ్యాణ మండప పునః నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజను ఘనంగా సత్కరించారు. జనసేన పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తూ, సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న చరణ్ తేజకు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అభినందనలు తెలియజేశారు.చరణ్ తేజకు అరుదైన గౌరవంఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూమండలనేని చరణ్ తేజకు రాజకీయాల్లో అత్యంత అరుదైన గౌరవం దక్కిందని కొనియాడారు. జనసేన పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత, ప్రజలకు చేస్తున్న సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం తగిన గుర్తింపునిచ్చిందని వారు పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలుజనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చరణ్ తేజను 'ప్రదాత' అనే గౌరవ పదంతో పిలిచి, సముచిత స్థానం కల్పించడం



పట్ల కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. చరణ్ తేజ సేవలను గుర్తించి అతనికి ఈ స్థాయిలో గౌరవం కల్పించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సాహంగా సాగిన సన్మాన కార్యక్రమంకళ్యాణ మండప పునః నిర్మాణ కమిటీ సభ్యులు చరణ్ తేజను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు, సామాజిక వర్గ ప్రముఖులు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని చరణ్ తేజకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లిం సోదరి సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి

విజేత జీలుగుమిల్లి
ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసం ఫిబ్రవరి 19వ తేదీ నుండి ప్రారంభమవుతున్న సందర్భంగా పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకురాలు శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, నియోజకవర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం ఆధ్యాత్మికత, నియమ నిష్టలు, దాతృత్వం, పరస్పర సహకారం వంటి మహోన్నత విలువలకు ప్రతీక అని శాప్ డైరెక్టర్ కొవ్వాసు. జగదీశ్వరి, పేర్కొన్నారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు పాటించడం ద్వారా స్వీయ నియంత్రణ, సహనం, వినయం పెంపొందుతాయని, ఇది మనిషిలోని చెడు ఆలోచనలను తొలగించి మంచి మార్గంలో నడిపిస్తుందని ఆయన తెలిపారు. ఉపవాసం కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా మనసును, ఆత్మను శుద్ధి చేసుకునే ప్రక్రియ అని చెప్పారు. సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనేందుకు రంజాన్ మాసం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. పేదల పట్ల కరుణ చూపడం, అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం, అన్నదానం, సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి సద్గుణాలు ఈ పవిత్ర మాసం ద్వారా బలపడతాయని పేర్కొన్నారు. జకాత్, ఫిత్రా వంటి దాతృత్వ కార్యక్రమాల ద్వారా సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. రంజాన్ ప్రతి మనిషిలో మానవత్వాన్ని మేల్కొలిపే గొప్ప పర్వదినమని, దేశంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలోని ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ



మరోసారి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రతి ఇంటిలో సంతోషం, సమృద్ధి నిండాలని, ప్రార్థనలు అందరి జీవితాల్లో శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

# స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రేపల్లె ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద కార్మికులు నిరసన ధర్నా

రేపల్లె.. 26ఆర్టీసీ డిపోల మూసివేత, పినకిల్ ప్రైవేట్ కంపెనీకి విద్యుత్ బస్సుల పేరిట ఆర్టీసీ స్థలాలను కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ధర్నాలి..
స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రేపల్లె ఆర్టీసీ డిపో గ్యారేజ్ గేట్ నిరసన ధర్నా నిర్వహించట్టం జరిగింది.ఈ కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రేపల్లె డిపో కార్యదర్శి ఎన్ వి.సాగర్ మాట్లాడుతూ పినకిల్ ప్రైవేట్ ఇ-బస్సు యాజమాన్యం బారి నుండి మన డిపోని జి సి సి పద్ధతిని రద్దుచేసి,విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీ కే కేటాయించాలని అన్నారు, ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీలో తీవ్ర మార్పులు వేగవంతంగా చేస్తున్నారు, ప్రైవేటీకరణ స్థాయినుంచి డిపోల మూసివేత చేస్తున్నారు,కేంద్రప్రభుత్వం దేశంలోని ముఖ్య నగరాలలో కాలుష్య నివారణ సాకుతో జి.సి.సి (గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్) పద్ధతిలో విద్యుత్ బస్సులను నడపడానికి పీఎం- ఈ పథకాన్ని తెచ్చింది,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవో 88 తేదీ 11.12.24న ద్వారా 2029 నాటికి 100% ఆర్టీసీ బస్సులు విద్యుత్ బస్సులు గా మార్చాలని జీవో ఇచ్చింది. ఇందులో భాగంగా ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీలో 750 ప్రైవేటు విద్యుత్ బస్సులు 11 నగరాలలో 12 డిపోలలో పూణేకు చెందిన పినకిల్ కంపెనీ ద్వారా ప్రవేశిస్తున్నాయి,దీనితో 45రోజుల్లో




నెల్లూరు-2, గుంటూరు-2, విద్యాధరపురం,మంగళం డిపోలను పూర్తిగా ఖాళీచేసి పినకిల్ కంపెనీకి అప్ప చెప్ప పోతున్నట్లు పత్రికలో ప్రకటనలు వస్తున్నాయ.ఈ నాలుగు డిపోలతో పాటు గాజువాక,కాకినాడ, కడప, అనంతపురం, కర్నూలు 6డిపోలలో సగం గ్యారేజీలను ఈ కంపెనీకి ఇవ్వనున్నారు,ప్రైవేట్ విద్యుత్ బస్సుల కోసం సివిల్,ఎలక్ట్రికల్ పనుల కోసం విశాఖపట్నంలోని సింహపురి డిపోను, మంగళగిరిలో అమరావతి డిపోను గ్రీన్ ఫీల్డ్ డిపోలుగా ప్రభుత్వ స్థలాలలో ఆర్టీసీ నిర్మించనున్నది.దీనివలన 6 వేల కోట్ల రూపాయల విలువగల ఆర్టీసీ ప్రభుత్వ స్థలాలు పినకిల్ కంపెనీ పరమవుతాయి, ప్రస్తుతం వచ్చే 750 బస్సులతో పాటు మరో 1050 బస్సులు రెండవ విడతగా రానున్నాయి,ఇవి వస్తే మరో 19డిపోలను మూసివేయనున్నారు,ఫలితంగా ఆర్టీసీ బస్సులు కనుమరుగై మొత్తం ప్రైవేట్ విద్యుత్ బస్సులు వచ్చి ఏపీఎస్ఆర్టీసీ బోర్డు మాత్రమే మిగులుతుంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు శివప్రసాద్, సురేష్ ,ఓ ఎన్.రావు తదితరులు పాల్గొన్నారు.

# పెరల్సి వ్యాధితో అనారోగ్యంతో ఉంబ ముత్యాల శివకు ప్రభుత్వం 43.727 రూపాయలు ఆర్థిక సహాయం.

వి ఆర్ పురం ఫిబ్రవరి 20
పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలంలో ముత్యాల శివ అనే వ్యక్తి గత కొంత కాలం గా పెరల్ సి వ్యాధితో ఇబ్బంది పడుచుండగా
తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధి ద్వారా రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీష దేవి ఆదేశాలకు. వి ఆర్ పురం. కాపురస్తుడు. ముత్యాల శివ కుమార్.కి43.727/ఆర్థిక సాయం. అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే కి కూటమి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇది మా ప్రభుత్వం మంచి ప్రభుత్వమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో.బొర్రా.నరేష్ కుమార్. జనసేన మండల మూలకాల సాయికృష్ణ బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు. మాజీ జెడ్పిటిసి ముత్యాల. రామారావు నియోజకవర్గం అధ్యక్షులు. బీరక సూర్య ప్రకాష్ రావు శ్రీరామగిరి ఆలయ చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అల్లాడి అచ్చిరాజు. ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గొల్లి సత్తిబాబు. బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముత్యాల సిద్ధార్థ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సవలం రాజేంద్రప్రసాద్ కూటమి నాయకులు రాములు బింగి విష్ణు బాగుల అంజి కడుపు రమేష్. రవి. రామకృష్ణ సాయిరాం. తదితరులు కార్యకర్తలు సమక్షంలో అందించడం జరిగింది





# ఎలావా నెల్లూరు గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనికీ చేసిన డిప్యూటీ ఎంపిడిఓ గపూర్

రామసముద్రం పిబ్రవరి 20 విజేత
మండలంలోని ఎలావానెల్లూరు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం మండల డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి యస్ ఏ గపూర్ ఆకస్మిక తనిఖీ చేసారు. తనిఖీలో గ్రామ సచివాలయం సిబ్బంది హాజరును పరిశీలించారు. అలాగే ప్రభుత్వం ద్వారా నిర్వహించే వివిధ రకాల సర్వేల ప్రగతిని సిబ్బందితో సమీక్షించారు. ఆయన సిబ్బంది తో మాట్లాడు తూ గ్రామపంచాయతీలో 100% పన్నుల వసూళ్లు ఈనెల లోపల వసూళ్లు చేయాలని పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రసాద్ తెలియజేసారు.అలాగే గ్రామ పరిధిలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును తనిఖీ చేసి వర్మీ కంపోస్టు తొట్టెలను పరిశీలించి సంతృప్తిచెందారు. ఐవిఆర్ఎస్ ఫోన్ కాల్ పట్ల అప్రమత్తంగా ఉండి గ్రామపంచాయతీ పరిధిలో ఇంటింటా చెత్త సేకరణ జరుగుతుందా అనే ప్రశ్నకు ఒకటి నొక్కాలని దీనిపట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించాలని సూచించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నా డిప్యూటీ ఎంపిడిఓ గపూర్ సర్పంచ్ ఉదయ్ శంకర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదర్శ్ పారశాల నందు 6తరగతికి దరఖాస్తులు నమోదు చేసుకోండి



రామసముద్రం 20 విజేత మండలంలోని ఊల పాడు పంచాయతీ లోని దిన్నెపల్లి సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాల నందు ఆరవ తరగతికి అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 24 నుండి మార్చ్ 31 వరకు ఆసక్తి కలిగిన బాల బాలికలు నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేశారు

# అరణ్యంలో ప్రసవ వేదన, అంబులెన్స్ సిబ్బంది సహాయం.

వి ఆర్ పురం ఫిబ్రవరి 20
పోలవరం జిల్లా వి ఆర్ పురం మండలంలోని దర్భ లంక గ్రామంలోని ముచ్చిక లక్ష్మి 22 భర్త ఏం రాముడు అనే మహిళకు పురిటి నొప్పులు రావడం తో 108 కి ఫోన్ చెయ్యగా వి ఆర్ పురం నుమెడి 108 సిబ్బంది హుటా హుటిన సుమారుగా 15 కిలోమీటర్లు దూరం రోడ్డు మార్గం లేని అడవిలో ఉన్న ఆ గ్రామానికి వెళ్ళేరు అక్కడి నుండి లక్ష్మి ఇంటికి దారి లేకపోవడం తో సుమారు 3 కిలోమీటర్లు కాలి నడకన లక్ష్మి ఇంటికి చేరుకొని ఆమెను జడ్డి మీద అంబులెన్స్ వరకు తీసుకుని దారిలో మోసుకొని వచ్చేరు అనంతరం అంబులెన్స్ లో హాస్పటిల్ కి తీసుకొని వెళ్తూ ఉండగా మార్గ మధ్యలో నొప్పులు ఎక్కువ అవ్వడం తో ఈ ఎం టి నవీన్, ఆశా వర్కర్ సుబ్బలక్ష్మి పైలెట్ మోహన్ సాకారం తో డెలివరీ చెయ్యడం జరిగింది..లక్ష్మీ మగ బిడ్డకు జన్మను ఇచ్చింది తల్లి బిడ్డ క్షేమం గా ఉన్నారువారిని రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అడ్మిట్ చెయ్యడం జరిగింది.ఆస్పటల్ సిబ్బంది చేసిన మంచి పనిని బట్టి ప్రజలు అభినందనలు తెలిపినారు

## శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు

పాతపట్నం
పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలోని మేజర్ పంచాయతీ పరిధిలో ఆల్ ఆంధ్ర రోడ్డులో నిర్మించిన నూతన శ్రీ లక్ష్మీ గణపతి, జ్ఞాన సరస్వతి దేవి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు



హాజరైన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దర్శనం అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు వడ్డన చేసారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు మండల అధ్యక్షులు పడాల షణ్ముఖరావు , మండల ప్రధాన కార్యదర్సులు బడియాల బాబురావు , నారాయణరావు , చంద్రయ్య ,పడాల సుధాకర్ , బడియాల హేమంత్,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మరియు గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు ఢిల్లీకి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్

కావలి,
కృత్రిమ మేధ (ూ×) రంగంలో ప్రపంచ స్థాయి పరిణామాలపై చర్చించేందుకు నిర్వహిస్తున్న ఏఐ సమ్మిట్‌లో పాల్గొనడానికి ఢిల్లీకి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఢిల్లీ విమానాశ్రయంలో తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్ ,నెల్లూరు లోక్ సభ పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యమంత్రిని ఆత్మీయంగా కలిసి పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బీద మస్తాన్ రావ్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఏఐ సమ్మిట్‌లో ఆయన పాల్గొనడం ద్వారా రాష్ట్రానికి ఉపయోగకరమైన విధానాలు, పెట్టుబడులు, సాంకేతిక అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి సాంకేతికతను ప్రధాన సాధనంగా మలచాలనే దృక్పథంతో ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.ప్రపంచ స్థాయి వేదికపై ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ ఆధారిత పాలన, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్టార్టప్‌ల ప్రోత్సాహం, పెట్టుబడుల ఆకర్షణ అంశాలపై ముఖ్యమంత్రి కీలకంగా మాట్లాడనున్నట్లు తెలిపారు.